ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -30 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 12 మే 2025

# ఉల్లంఘిస్తే ఊరుకోవద్దు

## పిఓకె అప్పగించాల్సిందే

### ఉగ్రవాదుల అప్పగింతపై చర్చలకు సిద్ధం
### ఆపరేషన్ సిందూర్ ఆగలేదు ప్రధాని మోడీ సంచలన ప్రకటన



- ఆపరేషన్ సిందూర్ ద్వారా సైనికంగా,
- రాజకీయంగా, మానసికంగా పాక్‌ను చావుదెబ్బ
- కొట్టాం జైషే మహద్ ప్రధాన కార్యాలయంనేలమట్టం
- రహిమ్యార్ ఖాన్ వైమానిక స్థావరంపూర్తిగా ధ్వంసం
- ఉగ్రతండాలపై అగ్నివర్షంకురిపించాం
- ఈ నెల 7న సైనిక చర్య తరువాత
- పాక్ డిజిఎంఓకు సమాచారం ఇచ్చాం,
- 10నచర్చలకు ప్రతిపాదన వచ్చింది
- వైమానిక స్థావరాలపైదాడులతో ఉక్కిరిబిక్కిరి
- ఆ తరువాతే భారత్‌తోపోరాడలేమని చేతులెత్తేసింది
- మీడియాకుకేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం
- నేడు హాట్‌లైన్ ద్వారా భారత్, పాక్ డిజిఎంఓల చర్చలు

న్యూఢిల్లీ: **మే 11 (రిపబ్లిక్ న్యూస్):** కశ్మీర్ విషయంలో తమకు స్ప ష్టమైన వైఖరి ఉందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకె) తిరిగి రావడమనే ఒకే ఒక అంశం మిగిలి ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు మీడియాకు సమాచా రం ఇచ్చాయి. ఈనెల 7న పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన తర్వాత పాక్ డిజిఎంఓకు సమాచచారం ఇచ్చామ ని, చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెప్పామని వెల్లడించాయి. అయితే పాక్‌నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని తెలిపాయి. ఇరు దేశాల మధ్య కాల్పులుతీవ్రస్థాయికి చేరుకున్న తర్వాత ఈ నెల10న పాకిస్థాన్‌నుంచి చర్చలకు ప్రతిపాదన వ చ్చినట్లు పేర్కొన్నాయి. ఆపరేషన్ సింధూ ర్ ప్రారంభమైన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భద్రతా దళాలకు పాక్ బులెట్లకు శతఘ్ని గోళాలతో సమాధానంఇవ్వాల ని(వహాసే గోలీ చలేగి, తో యహాసే గోలా చలేగా) అని చెప్పారని కూడా ఆ వర్గాలు తెలిపాయి. మిగతాది 2లో...

### పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
# ఏర్పాటు చేయాలి

### ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే

- కాల్పుల విరమణను ట
- మొదట ట్రంప్ ప్రకటించారు...
- దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి
- రాహుల్ గాంధీ లేఖ
- భారత్-పాక్ కాల్పుల విరమణ
- పార్లమెంటు సమావేశానికి రాహుల్
- గాంధీ, ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ: మే 11 (రిపబ్లిక్ న్యూస్): పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.“ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించిన మిగతాది 2లో...





2లో

# మరికొన్ని నామినేటెడ్

## పదవులు భర్తీ చేసిన ఏపీ ప్రభుత్వం..

- ఏపీలో కొనసాగుతున్న నామినేటెడ్ పదవుల పంపిణీ.
- ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేశ్ నియామకం
- మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ ఎంపిక
- వివిధ కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్లను ప్రకటించిన ప్రభుత్వం.
- తెదేపా, జనసేన, బీజేపీలకు దక్కిన పలు నామినేటెడ్ పదవులు.

# అమరుడా ఇక సెలవ్

## ప్రభుత్వ లాంఛనాలతో అగ్నివీర్ మురళీ నాయక్‌కు అంత్యక్రియలు

### తరలివచ్చిన వేలాది జనం..

- అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు
- అమర్ రహే అంటూ మిన్నంటిన నినాదాలు
- పాడె మోసిన మంత్రి లోకేశ్.. చివరి దాకా అక్కడే
- పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం పవన్ ఘన నివాళి
- ధైర్యంగా ఉండాలని నాయక్ తల్లిదండ్రులకు ఓదార్పు
- పవన్ వ్యక్తిగతంగా రూ.25 లక్షల ఆర్థిక సాయం
- ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు, 5 ఎకరాల భూమి
- , ఇంటి స్థలం, వీరజవాన్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం
- కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా
- మంత్రులు అనగాని, అనిత, సవిత, సత్యకుమార్ నివాళులు



2లో




# ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

- ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకర్లంతా వారే
- మొదటి మూడు ర్యాంకులూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే
- టాపర్‌గా భరత్‌చంద్ర.. రామచరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు
- అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో 9 మంది బాలురే
- హైదరాబాద్ విద్యార్థి సాకేత్‌రెడ్డికి టాప్‌ర్యాంక్
- తెలంగాణ ఎప్‌సెట్-2025 ఫలితాల విడుదల

ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్-2025లో అబ్బాయిలు సత్తా చాటారు. ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో అంతా బాలురే నిలిచారు. అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో తొమ్మిది ర్యాంకులను వారు కైవసం చేసుకున్నారు.

# స్పీడ్‌గా రిజిస్ట్రేషన్లు

- కార్యాలయాల్లో చెట్లకింద
- నిరీక్షణలకు తెర
- నేటి నుంచి మరో 25 సబ్
- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్
- బుకింగ్ రద్దీ ఉన్నచోట
- అదనపుసిబ్బంది నియామకం
- : రెవెన్యూ మంత్రి పొంగులేటి
- శ్రీనివాస్‌రెడ్డి



2లో

# పుష్కరాలకు సర్వం సిద్ధం

- 15నుంచి 26 వరకు సరస్వతిపుష్కరాలు
- పుష్కరాలను ప్రారంభించనున్నసీఎం
- పాల్గొననున్న పీఠాధిపతులు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- కాళేశ్వరంలో సకల ఏర్పాట్లు
- భక్తులకు సమాచారం కోసంప్రత్యేక యాప్
- రూ.25 కోట్లతో పుష్కర అభివృద్ధి పనులు



2లో

# మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ

**మే 11 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పలు కీలక సంస్థలకు ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా, ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా అమరావతి జేఏసీకి చెందిన ఆలపాటి సురేశ్‌ను, ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా అదే జేఏసీకి చెందిన రాయపాటి శైలజను నియమించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) ఛైర్మన్‌తో పాటు పలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (డీసీసీబీ) ఛైర్మన్‌ల నియామకాలను సోమవారం సాయంత్రం పూర్తి చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరికొన్ని నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**వివిధ కార్పొరేషన్లు, సంస్థలకు నియమితులైన నూతన ఛైర్మన్లు**

ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్: పీతల సుజాత (భీమవరం, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ ఎన్ఆర్టీ సొసైటీ : రవి వేమూరు (తెనాలి, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ బురుగుపల్లి శేషారావు (నిడదవోలు, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు: డా. జెడ్. శివప్రసాద్ (నెల్లూరు సిటీ, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ఎస్. రాజశేఖర్ (కుప్పం, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య: ఆకాసపు స్వామి ( తాడేపల్లిగూడెం, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్: సుగుణమ్మ (తిరుపతి, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు: వెంకట శివుడు యాదవ్ (గుంతకల్, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల బోర్డు: వలవల బాబ్జీ (తాడేపల్లిగూడెం, టీడీపీ)

తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా): దివాకర్ రెడ్డి (తిరుపతి, టీడీపీ)

ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈయుడీఏ): వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన (ఏలూరు, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్: కె.ఎస్.జవహర్ (కొవ్వూరు, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య: పెదిరాజు కొల్లు (నరసాపురం, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: పేరేపి ఈశ్వర్ (విజయవాడ తూర్పు, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: మల్లెల ఈశ్వరరావు ( గుంటూరు పశ్చిమ, టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్: మాలేపాటి సుబ్బానాయుడు (కావలి, టీడీపీ)

**మిత్రపక్షాలకు కీలక పదవులు**

కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీలకు కూడా పలు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్: పసుపులేటి హరి ప్రసాద్ (తిరుపతి, జనసేన)

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ : లీలాకృష్ణ (మండపేట, జనసేన)

ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ: రియాజ్ (ఒంగోలు, జనసేన)

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్: సోల్ల బొజ్జి రెడ్డి (రంపచోడవరం, భాజపా)

ఈ నియామకాల ద్వారా వివిధ సామాజిక వర్గాలకు, పార్టీలకు చెందిన నేతలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని నామినేటెడ్ పదవుల భర్తీ జరిగే అవకాశం ఉందని సమాచారం.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
# ఏర్పాటు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజలు, వారి ప్రతినిధులు ఈ విషయాలపై చర్చించడం చాలా ముఖ్యం. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో మనందరి సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఈ డిమాండ్‌ను మీరు తీవ్రంగా, వేగంగా పరిశీలిస్తారని విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. అటు, తాను గత ఏప్రిల్ 28న కూడా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డీసీ నుంచి, ఆ తర్వాత భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత ఇప్పటికే మీకు తెలియజేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా నేను ఈ అభ్యర్థనకు మద్దతు ఇస్తున్నాను. మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఇదిలావుండగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించడం గమనార్హం. "అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇరు దేశాలు విజ్ఞత ప్రదర్శించినందుకు అభినందనలు" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఇరు దేశాల నాయకత్వాలను అభినందించారు. అయితే కాల్పుల విరమణ ప్రకటనల్లో భారత్ ఎక్కడా ట్రంప్ పేరును గానీ, అమెరికాను గానీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

# ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

హైదరాబాద్, **మే 11 (రిపబ్లిక్ న్యూస్):** ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్–2025లో అబ్బాయిలు సత్తా చాటారు. ఇంజనీరింగ్‌లో టాప్–10 ర్యాంకుల్లో అంతా బాలురే నిలిచారు. అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్–10లో తొమ్మిది ర్యాంకులను వారు కైవసం చేసుకున్నారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసం లో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,07,190 మంది విద్యార్థులు హాజరు కాగా.. 1,51,779 మంది (73.26న్ర) ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 81,198 మంది హాజరు కాగా, 71,309 మంది విద్యార్థులు (87.82న్ర) అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగం లో టాప్–10 ర్యాంకుల్లో మొదటి మూడు ర్యాంకులూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులకే దక్కాయి. వీరిలో పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానుపురం గ్రామానికి చెందిన పల్లా భరత్‌చంద్ర 150.05 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. నంద్యాల జిల్లా కోనాపురం గ్రామానికి చెందిన ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి 148.28 మార్కులతో రెండో ర్యాంకు సాధించాడు. ఇతడు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండ లం మాదాపూర్‌లో ఇంటర్మీడియట్ చదివాడు. కాగా, విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ 147.08 మార్కులతో మూడోస్థానం పొందాడు. కాగా, ఫార్మసీ, అగ్రికల్చర్‌లో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులతో టాపర్‌గా నిలవగా, కరీంనగర్ విద్యార్థి సబ్బాని లలిత్ వరేణ్య 140.47 మార్కులతో రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన చాడ అక్షిత్ 140 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. ఎప్‌సెట్‌లో రెండు విభాగాల్లోనూ అమ్మాయిల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదైంది. ఇంజనీరింగ్ విభాగంలో బాలురు 72.79%, బాలికలు 73.88% మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక అగ్రికల్చర్, ఫార్మసీలో బాలురు 86.29%, బాలికలు 88.32న్ర ఉత్తీర్ణత సాధించారు. కాగా, మొత్తం ఫలితాల్లో గత మూడేళ్లతో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గింది. 2024లో ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత 74.98 శాతం నమోదు కాగా, 2023లో 80.34%, 2022లో 80.42% ఉంది. అగ్రికల్చర్, ఫార్మసీలో 2024లో 89.67%, 2023లో 86.31%, 2022లో 88.34 శాతం నమోదైంది.

# ఉల్లంఘిస్తే ఊరుకోవద్దు

**(మొదటి పేజీ తరువాయి)**

భారత్ జరిపిన దాడుల్లో ర హిమ్యార్ ఖాన్ వైమానిక స్థావరం రన్‌వే పూర్తిగా నేలమట్టమయినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తిగా ముగియలేదని కూడా స్పష్టం చేశాయి. 'బహవాల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేశాం. పాకిస్థాన్‌ను భారీగా, బలంగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశాం. అటువైపునుంచి బుల్లెట్లతో దాడి చేస్తే.. మనం బాంబులతో సమాధానం చెప్పాం. బహవల్‌పూర్‌తో పాటు మురుద్కే, ముజఫరాబాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశాం. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్నివర్షం కురిపించాం. మొత్తం 8 స్థావరాలు లక్షంగా దాడులు చేశాం' అని ప్రభుత్వ వర్గాలు మీడియాకు వెల్లడించాయి.

**ఎవరి మధ్యవర్తిత్వం మాకు అవసరం లేదు**

కశ్మీర్ విషయంలో భారత్‌కు ఒక స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదు. అంతకు మించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడుతాం. మరో విషయంపై మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని మేము కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా మూడు లక్షాలను సాధించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సైనికంగా, రాజకీయంగా, మానసికంగా పాక్‌ను దెబ్బకొట్టినట్లు తెలిపాయి. ప్రతి రౌండ్‌లోనూ పాక్ పరిస్థితి మరింత దిగజారిందని, భారత్ చేతిలో ఓటమి పాలయిందని వెల్లడించింది. పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయగా, ఇక పోరాడలేమని దాయాది దేశం తెలుసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**నేడు హాట్‌లైన్‌లో భారత్‌పాక్ చర్చలు**

భారత్ పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణకు అంగీకరించిన ఇరు దేశాల డిజిఎంఓలు తదుపరి అంశాలపై ఈ నెల 12న మరో దఫా చర్చలు జరపాలని నిర్ణయించారు కూడా. కాగా ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్( డిజిఎంఓ)లు పాల్గొననున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతలు తగ్గించడం వంటి అంశాలు చర్చల్లో ప్రస్తావనకు రావచ్చని తెలుస్తోంది.



# అమరుడా ఇక సెలవ్

అనంతపురంమే **11 (రిపబ్లిక్ న్యూస్):** దేశం రక్షణలో సరిహద్దులో పాకిస్థాన్ ఉగ్రమూకలతో పోరాడుతూ అమరుడైన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు తీవ్ర భావోద్వేగాల మధ్య జరిగాయి. 'యుద్ధంలో నేలకొరిగిన ఓ అమరుడా.. ఇక నీకు సెలవు' అంటూ జిల్లా నలుమూలల నుంచీ వచ్చిన వేలాది మంది అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాలోని సొంత వ్యవసాయ క్షేత్రంలో వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. వీరజవాన్ పార్థివ దేహంపై కప్పిన జాతీయ జెండాను, అతడి దుస్తులను తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సమయంలో మురళీనాయక్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. అంతకు ముందు తమ కుమారుడి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తూనే... జై హింద్ అంటూ బరువెక్కిన హృదయాలతో ఆ తల్లిదండ్రులు సెల్యూట్ చేయడం అక్కడున్నవారిని మరిం త భావోద్వేగానికి గురి చేసింది. జాతీయ జెండాను గాల్లో ఊపు తూ, ఉద్వేగంతో 'భారత్ మాతాకీ జై... మురళీనాయక్ అమర్ రహే' అంటూ పెద్దపెట్టున జనం నినదించారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో మురళీనాయక్ అంత్యక్రియలను పూర్తి చేశారు.

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓదార్పు**

వీరజవాన్ మురళీ నాయక్ పార్థివ దేహంపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళుల ర్పించారు. సెల్యూట్ చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. బోరున విలపిస్తున్న ఆ సైనికుడి తల్లి జ్యోతిబాయిని తన పక్కనే కూర్చోబెట్టుకుని కన్నీళ్లు తుడిచారు. ఇదే సందర్భంలో ఆ సైనికుడి తండ్రి శ్రీరామ నాయక్ చెప్పిన మాటలు పవన్ కల్యాణ్‌తోపాటు అక్కడున్న వారందరికీ కళ్లు చెమర్చేలా చేశాయి. 'రేయ్ మురళీ... పవన్ కల్యాణ్ సార్ వచ్చి కుర్చున్నారు. లేచి సార్‌కు సెల్యూట్ కొట్టు మురళీ... ఒక సారి పవన్ సార్‌ను చూడు మురళీ' అంటూ బోరుమన్నారు. పవన్ కల్యాణ్ ఆయనను సముదాయించి ఓదార్చారు.

**అండగా నిలిచిన ప్రభుత్వం.. పవన్**

ప్రభుత్వం తరఫున మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షలు, 5 ఎకరాల భూమి, 300 గజాల ఇంటి స్థలం, వీరజవాన్ తండ్రి శ్రీరాం నాయక్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా రూ.25 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. సొంత భూమిలో మురళీ నాయక్ అంత్యక్రియలు నిర్వహించిన నేపథ్యంలో, అక్కడ స్థూపం ఏర్పాటుకు నిర్ణయించామని, జిల్లా కేంద్రంలో వీరజవాన్ మురళీ నాయక్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. కాగా, గ్రామస్థుల కోరిక మేరకు అమర జవాన్ మురళీ నాయక్ స్వగ్రామం కళ్లి తండా పేరును ఇకపై మురళీ నాయక్ తండాగా మార్చనున్నట్లు మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

# స్పీడ్‌గా రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్:మే 11 (రిపబ్లిక్ న్యూస్):**

ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు వచ్చే కొనుగోలు దారులు, అమ్మకం దారులు గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించాల్సిన పరిస్థితిని మార్చుతూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునికీకరించడమే కాక, స్లాట్ బుకింగ్ విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకు వస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే గత నెల పదవ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేశామని, అక్కడ విజయవంతం కావడంతో ఈ నెల 12 నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు చేయనున్నట్లు ప్ర కటించారు. వచ్చే నెల చివరినాటికి రాష్ట్రంలోని 144 సబ్– రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీ సుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదే స్పష్టం చేశారు.

సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లు : పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాల్లో ఇప్పుడు ఉన్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ఇప్పటికే ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు , సిబ్బందిని నియమించడం జరిగిందని, విజయవంతమైన ఈ విధానాన్ని ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రవేశపెడుతూ అదనంగా ఒక్కొక్క సబ్ రిజిస్ట్రార్ ని నియమించడం జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని విలీనం చేసి పని భారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని , ఇందులో భాగంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట, సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి విలీనం విజయవంతం కావడంతో షాద్ నగర్, ఫారూక్ నగర్, సిద్దిపేట, సిద్దిపేట (రూరల్) విలీనం చేయడం జరిగిందన్నారు. స్లాట్ బుకింగ్ అమలు కానున్న కార్యాలయాలు ఇవే : హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు, హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు సౌత్ , నారపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ ఆర్.ఓ. ఆఫీసు, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, కల్వకుర్తి, నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి ఆర్.ఓ. ఆఫీసు, షాద్ నగర్, ఫరూక్ నగర్ , వనస్థలిపురం, శేరిలింగంపల్లి కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సోమవారం నుంచి అమలు కానుంది.

# పుష్కరాలకు సర్వం సిద్ధం

**భూపాలపల్లి మే 11 (రిపబ్లిక్ న్యూస్):**

త్రి లింగ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 15నుండి 26వరకు 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. ఈ పుష్కర మహోత్సవాలకు రాష్ట్ర ప్రభు త్వం సకల ఏర్పాట్లు చేస్తోంది. కాళేశ్వరం వద్ద గోదావరి నది, ప్రాణహిత నది కలువనుంది. అక్క డే అంతర్వాహిణిగా సరస్వతి నది కలుస్తుంది. అందువల్ల ఈ ప్రాంతాన్నే పవిత్ర సంగమంగా భా విస్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండడం తో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏ ర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. పుష్కర పనుల ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీశాఖ మంత్రిశ్రీధర్‌బాబు, దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం నిత్యం సమీక్షలు, పనుల పరిశీలించి, త్వరితగతిన ఏర్పాట్ల పూర్తికి చర్యలు తీసుకుంటున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దేశంలోని భక్తులందరూ పుష్కరాలకు చేరుకోవడానికి ఈ యాప్‌లో చూడవచ్చు. ఈవిధంగా ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేసింది.

పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.25 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. నూతనంగా సరస్వతి ఘాట్‌ను నిర్మించారు. ఘాట్ వద్ద 20 అడుగుల సరస్వతి మాత నూతన విగ్రహం ఏర్పాటు చేశారు. సాధారణ ఘాట్ వద్ద నూతన కమాన్‌ను నిర్మిస్తున్నారు. కాళేశ్వర ప్రధాన ఆలయం వద్ద ముందు భాగాన్ని మొత్తం సిసితో నిర్మించారు. ప్రత్యేక ముగుదొడ్లు, దుస్తుల మార్పిడి గదుల నిర్మాణం. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. బస్‌స్టాండ్ నుండి త్రివేణి సంగమంనకు వెళ్లేందుకు రోడ్లు నిర్మించారు. భక్తులు తిరిగే ప్రాంతంలో విద్యుత్ సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు.

**12 రోజులు ప్రత్యేక పూజలు**

కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా వివిధ పీఠాధిపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 12 రోజులు యాగాలు, తొలిసారిగా నదిలో హారతులు ఇవ్వనున్నారు. 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హారతిలో పాల్గొని, ఆలయాన్ని దర్శించుకొని నూతన సరస్వతి మాత విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. 12 రోజుల పాటు అశేష భక్తజనం పుష్కర స్నానాలు ఆచరించనున్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 11)**
కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## శిలంబం శిక్షణ సమ్మర్ క్యాంప్ ప్రారంభం..




**కర్నూల్ ప్రతినిధి మే 11 (రిపబ్లిక్ న్యూస్)** :4వ వార్డు టిడిపి ఇంఛార్జి ఊట్ల రమేష్ బాబు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి బాలాశివ జూనియర్ కళాశాలలో వేసవి శిలంబం (కర్ర సాము) శిక్షణ తరగతులు ప్రారంభించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ శిలంబం శిక్షణ ఆత్మ రక్షణనను పెంపొందిస్తుందని శిలంబం శిక్షణ విద్యార్థులకు చక్కటి ఆరోగ్యంతో పాటు చక్కర శరీరం ఆకారం రావటానికి ఉపయోగపడుతుందని వివరించారు. ఈ వేసవి కాలంలో విద్యార్థులు అందరూ బాగా శిక్షణ పొంది మంచి ప్రశంశలు పొంది మన కర్నూలుకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరడమైనది.శిలంబం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శిలంబం కోచేస్ బి రాఘవేంద్ర, మహావీర్, బహదూర్ మరియు 4వ వార్డు టిడిపి బూత్ ఇంఛార్జిలు సయ్యద్ భాష, నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జోహారపురం కమ్యూనిటీ భవనాల ప్రాంగణంలో ముళ్ళ పొదల తొలగింపు

### - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబ





**కర్నూలు ప్రతినిధి మే11(రిపబ్లిక్ న్యూస్)** జోహారపురం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న కమ్యూనిటీ భవనాల ప్రాంగణంలో ముళ్ళ పొదల తొలగింపు వేగవంతం చేసినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఆదివారం ఆయన కమ్యూనిటీ భవనాల వద్ద జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కాలనీలో 5 సంవత్సరాల క్రితం వివిధ కులాలకు సంబంధించి 18 కమ్యూనిటీ భవనాలను నిర్మించగా, ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయన్నారు. దీనిపై ఈ నెల 6న నగరపాలక అధికారులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ నిర్వహించిన సమీక్షలో చర్చ జరిగిందని, ఇందిరమ్మ కాలనీ కమ్యూనిటీ భవనాలను ప్రజలు తిరిగి ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారని పేర్కొన్నారు. అందులో భాగంగా ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టామని, రెండు రోజుల్లో పనులను పూర్తి చేస్తామని కమిషనర్ వెల్లడించారు.కమిషనర్ వెంట శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్, శానిటేషన్ మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

**మంత్రాలయం మే10(రిపబ్లిక్ న్యూస్):-**




పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో బాగంగా నియంత్రణ రేఖ వద్ద విధులు నిర్వహిస్తున్న తెలుగు జవాన్ మురళీ నాయక్ (22) వీర మరణం పొందారు.ఆదివారం కౌతాళం వైయస్సార్ సర్కిల్ యందు జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గారు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి గారు మాట్లాడుతూ,సత్యసాయి జిల్లా వాసి సైనికుడు మురళీ నాయక్ దేశం కోసం వీరోచిత పోరాటంలో ప్రాణాలను సైతం అర్పించి అమరుడు అవ్వడం చాలా బాధాకరమని,మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని,నాయక్ త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరవదని, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారుద

### జగద్గురు ఖాదర్ లింగా స్వామి ఉరుసులో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**మంత్రాలయం మే10(రిపబ్లక్ న్యూస్):-**



మండల కేంద్రము కౌతాళం నందు వెలసిన జగద్గురు ఖాదర్ లింగా స్వామి 321వ ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.ముందుగా దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా వుసేని చీప్తీ,పీఠాధిపతి ఖాదర్ భాషా చీప్తీ ఆద్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి గారు దర్గా యందు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించిన అనంతరం గంధం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచార్, నియోజకవర్గ డాక్టర్ల విభాగం అధ్యక్షులు ధశరధరెడ్డి,వైస్ యంపిపి బుజ్జిస్వామి,పాల్ దినకరన్,వెంకట్రామిరెడ్డి,సమ్మద్,వడ్డే రాము తదితరులు పాల్గొన్నారులి

# అన్ని రంగాల్లో రాణించేది అమ్మ ఒక్కటే

### ఘనంగా వృద్ధ మహిళలల్ని సన్మానించిన రాయలసీమ శకుంతల

**కర్నూలు ప్రతినిధి మే 11(రిపబ్లిక్ న్యూస్)**
అన్ని రంగాల్లో రాణించేది ఒక అమ్మ మాత్రమేనని సృష్టికి ప్రతి రూపం "అమ్మ" అని, ఆమె లేకపోతే సృష్టి లేదు.. గమనమే లేదని రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగ రాష్ట్ర కార్యదర్శి %జుశ% ఎస్సీ ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు.మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని అశోక్ నగర్ పట్టణ నిరాశ్రయ మహిళా వసతిగృహంలో తల్లి సమానులైన నిరాశ్రయ వృద్ధ మహిళల్ని రాయలసీమ శకుంతల దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాయలసీమ శకుంతలను మహిళలు సన్మానించారు. అనంతరం శకుంతల మాట్లాడుతూ ఎంతచేసినా, ఏమిచ్చినాఅమ్మ ఋణం తీర్చుకోలేనిదన్నారు. మాతృమూర్తి లేకుంటే సృష్టి లేదని, సృష్టికి ప్రతిరూపం అమ్మ.. అమ్మ లేకపోతే జననంలేదు,గమనమే లేదన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ కుటుంబం కోసం తమ వంతు బాధ్యతల్ని



నిర్వర్తిస్తున్న అమ్మకు వందనం చెప్పాల్సిన సమయం రావడం సంతోషంగా ఉందన్నారు. జన్మ నివ్వకపోయినా. మీరు నాపట్ల చూపుతున్న ప్రేమభిమానాలు ఎప్పటికి గుర్తుంటాయిన్నారు. ఎక్కడో ఉన్న నిరాశ్రయ మహిళలకు, వృద్ధ మహిళలకు సంరక్షకురాలిగా ఉంటూ తమ ఆలనా పాలనా చూసుకుంటున్న శకుంతలమ్మ తమకు ఎప్పటికి అమ్మ అని వారు కొనియాడారు. అనంతరం ఆమెను కూడా సన్మానించడం



జరిగింది..కార్యక్రమంలో ఆశ్రమంలోని మహిళలు, వృద్ధులు, కేర్ టేకర్ లతశ్రీ పాల్గొన్నారు

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

**కర్నూలు ప్రతినిధి మే 11 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర మాజీ మంత్రి విడదల రజిని పై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడ్డారు.మహిళల ఆత్మగౌరవం కాపాడుతామని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమి చేస్తున్నారు.రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిస్తున్నారు.రాజకీయ అనుభవం, ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న చంద్రబాబు ఏమి చేస్తున్నారు. రజినీ పిఏ పై అక్రమ కేసులు నమోదు చేయడం ఏమిటి.మహిళా మాజీ మంత్రి అనేది చూడాకుండా పోలీసులు చేయి పెట్టుకోవడం దారుణం.పాకిస్థాన్ టెర్రరిస్టులగా విడదల రజిని,ఆమె పిఏ పై పోలీసులు వ్యవహరించారు.కేవలం తెలుగు దేశం పార్టీ రెడ్ బుక్ లో ఉన్నారని పోలీసులు వ్యహరిస్తున్నారు.సిఐ సుబ్బారాయుడు పై చర్యలు తీసుకోవాలని పోలీస్ డిపార్ట్మెంట్ కు చెడ్డ పేరు తీసుకొచ్చారు.అతి ఉత్సాహం తో పోలీసులు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.ఇది ఇలాగే రెడ్ పాలన కొనసాగితే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరో



బుక్ సిద్దం అవుతారు.ఎంపిటిసి కల్పన పై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మహిళలను పోలీస్ స్టేషన్ లో ఎలా పెడుతారు.అమె దుస్తులు మార్చుకుంటామని చెప్పిన ఆమెను పోలీస్ స్టేషన్ కు తరలించారు.భారత దేశంలో ఒక్క పక్క పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్న రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.84 సంవత్సరాల మాజీ ఎమ్మెల్యే చెన్నకేశరెడ్డి పై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. అసభ్యకరమైన వాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పోలీసులు తీరు అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.విడతల రజినీ పై జరిగిన దుష్ చర్యపై న్యాయపోరాటం చేస్తాం.నారా లోకేష్ మెప్పు కోసం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. జిల్లాలో ఎలాంటి పోలీసులపై చెడ్ పేరు వస్తుంది.అనుచితంగా ప్రవర్తించిన సిఐ సుబ్బారాయుడు పై చర్యలు తీసుకోవాలి, అరెస్టు చేయాలి లేదంటే న్యాయ పోరాటానికి సిద్ధం అవుతాము.ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పై చెడ్ పేరు వస్తుంది. తక్షణమే జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలి, మహిళలు అద్రుశ్యమైన మహిళలను కూటమి ప్రభుత్వం తీసుకొని రావాలి.ఎన్నికల ముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళలు మిస్సింగ్ కేసులను చేధించాలి.రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుంది. సంక్షేమ పథకాలు ఇవ్వాలని ప్రశ్నించిన వ్యక్తులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేశారు. పోసాని కృష్ణమురళి పై 16 అక్రమ కేసులు నమోదు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలను తిప్పి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారు.

## విద్యను ప్రైవేట్ పరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం- ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి మే 11 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలకు యాజమాన్యం చేతిలో రాష్ట్ర ప్రభుత్వం కీలు బొమ్మల మారింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో అబ్దుల్లా అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో యాజమాన్యం ఎలా చెబితే అలా నిర్ణయాలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చాలగటం ఆడుతుందన్నారు. ఒకవైపు ఫీజుల పేరుతో ర్యాంకుల పేరుతో విద్యార్థులను వేధిస్తూ వారిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు




తీసుకోపోవటం చాలా అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు పూర్తి కాగానే సెలవలు ఇచ్చేవారు కాని ఈ సంవత్సరం మాత్రం అలా కాకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు క్లాసులు నిర్వహించటం అడ్మిషన్లు చేసుకోవచ్చు అని చెప్పటం ప్రైవేట్, కార్పొరేట్ కలశాలల యాజమాన్యం విచ్చల విడిగా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను నేటివరకు సెలవలు ఇవ్వని పరిస్థితి కనిపిస్తుంది. దినికి కారణం ఇంటర్మీడియట్ విద్యా మండలిలో నారాయణ, శ్రీ చైతన్య, యాస్ఆర్, ఇతర ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు చెందిన ప్రభుత్వంలో చోటు కల్పించటం వల్లనే ఈ కార్పొరేట్ విద్యా విధానాలు ఈ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యను నాశనం చేస్తున్నాయి అన్నారు. వారి మెప్పు కోసమే విద్యాశాఖ మంత్రి పని చేస్తున్నారు తప్ప విద్యార్థుల కోసం కాదని ఆరోపించారు. ఇప్పటికైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారలోకేష్ మొద్దు నిద్ర వీడి తక్షణమే ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవులు మంజూరు చేసి వారిని మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని వారు డైమండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు అబుబక్కర్,మల్లేష్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో జాగ్రత్తగా ఉండండి



**హొళగుంద : ప్రతినిధి మే11(రిపబ్లిక్ న్యూస్)**
వడదెబ్బతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హొళగుంద ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ న్యూటన్ అన్నారు. వేసవికాలం కావటంతో ఎండలు విపరీతంగా ఉన్నాయని, ప్రజలు పని ఉంటే తప్ప బయట ఎక్కువగా తిరగరాదని ఆయన సూచించారు. ఎండాకాలంలో అతిగా కూల్ డ్రింకులు తాగటం కన్నా కూడా చల్లని మజ్జిగ, నిమ్మకాయ రసం, కొబ్బరి బోండం లాంటి పానీయాలను మాత్రమే తాగాలని సూచించారు.

## ఈనెల 14,15,16 తేదీల్లో సువార్త మహాసభలు



**కర్నూలు ప్రతినిధి మే 11(రిపబ్లిక్ న్యూస్)**
ఏసుక్రీస్తు ప్రత్యక్షత సువార్త సభలు బీ. తాండ్రాపాడు ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్నామని చర్చ్ ఫాదర్ రెవరెండ్ డీ.టీ. క్రిష్టఫర్ తెలిపారు. తాండ్రాపాడు చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి సువార్త సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సమావేశం నిర్వహించే స్థలం వద్దకు పాస్టర్ క్రిష్టఫర్, రవికుమార్ వెళ్లి పరిశీలించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సువార్త సభలకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పరిశుద్దులు కావాలని వారు కోరారు. నేడు మదర్స్ డే ను పురస్కరించుకుని మహిళలను సన్మానించారు. ఈకార్యక్రమంలో రెవరెండ్ డీ.టీ. క్రిష్టఫర్, పాస్టర్. రవికుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సహకరిస్తాం ..

## - మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు, ప్రతినిధి మే 11(రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ర్యాలీ స్పోర్ట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలు అభివృద్ధికై ప్రైవేట్ అకాడమీలు ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. తాను బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు మంత్రిగా ఉన్నప్పుడు ఇండోర్ స్టేడియంలో అభివృద్ధికి ఎంతగానో కృషి చేసామన్నారు. ప్రభుత్వ నిధులతో అలాగే సొంత నిధులతో ఇండోర్ స్టేడియాలను అభివృద్ధి చేశామన్నారు. అన్ని క్రీడల్లో కన్నా బాల్ బ్యాడ్మింటన్ క్రీడా తక్కువ స్థలంలో ఎక్కువమంది ఆడుకునే విధంగా రూపొందించ వచ్చని దీనివల్ల ఎక్కువమంది క్రీడాకారులు తయారు కావడానికి అవకాశం ఉందన్నారు. పిల్లలు ఆడుకోవడానికి చిన్నప్పటినుంచే ప్రోత్సహించాలని చదువుతో పాటు క్రీడలలో పాల్గొంటే వారికి శారీరిక దృఢత్వంతో పాటు మానసికంగా కూడా ఉల్లాసంగా ఉంటారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు విజయరాజ్, రాధా రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





**బనగానపల్లె, మే, 11 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లెలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన బిగ్ టీవీ ఆధ్వర్యంలో శాంతిరాం హాస్పిటల్ సహకారంతో అనుభవిజ్ఞులైన డాక్టర్లతో నిర్వహించిన రెండవ ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ మెగా వైద్య శిబిరానికి బనగానపల్లె ప్రభుత్వ ఖాజీ అబ్దాల్ హుస్సేన్ సాహెబ్ మరియు సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో గుండె, కంటి, ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (%జుజ+%), ఎముకలు, కీళ్ళు, స్నాయువులు మరియు కండరాల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి 300 మంది పైగా రోగులకు ఉచిత పరీక్ష నిర్వహించి సలహాలు, సూచనలు, ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి దాతల సహకారంతో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూసమస్యలతో బాధపడుతూ ఉన్న బీద ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇలాంటి మెగా వైద్య శిబిరాలలో అనుభవిజ్ఞులైన డాక్టర్లతో పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు తీసుకొని అనారోగ్యాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవడానికి ఇలాంటి మెగా వైద్య సేవా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, యూత్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ మే 11)** ఇటీవల జరుగుతున్న ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య జరుగుతున్న ఉద్రిక్త ల నేపథ్యంలో రాష్ట్ర ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాల్లో ఈ రోజు సాయంత్రం ముందస్తు జాగ్రత్తల పరంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఐపియస్ పర్యవేక్షణలో ఈ రోజు జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు తదితర ప్రదేశాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలలో , సరిహద్దుల్లో, చెక్ పోస్టులలో ఆయా పోలీసులతో పాటు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బృందాలచే తనిఖీలు చేపట్టారు. జిల్లా అంతటా ఏక కాలంలో తనిఖీలు కొనసాగించారు. అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ కర్నూల్ రైల్వే స్టేషన్, కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ లో బాంబు స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. మీడియాతో మాట్లాడారు. చీఫ్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న ఉద్రిక్తల నేపథ్యంలో ప్రజల భద్రతే లక్ష్యంగా ముందస్తు జాగ్రత్తలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.
అనుమానితులను విచారిస్తున్నామన్నారు.
అనుమానాస్పద వ్యక్తులు గాని , అనుమానాస్పద వస్తువులు గాని, కొత్తగా ఎవరైనా వ్యక్తులు తారసపడితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు.
ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.
కర్నూల్ డి.ఎస్.పి తో పాటు కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజరావు ఉన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం మే10(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం లో శ్రీ వాసవి కళ్యాణ మంటపం లో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి, క్లస్టర్ ఇన్ చార్జి యల్లారెడ్డి కూతురు వివాహం ఘనంగా జరిగింది ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సామేతంగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు అలాగే నాలుగు మండలాలు అన్ని గ్రామాలు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు వివాహానికి వచ్చిన వారందరినీ యల్లారెడ్డి అప్యాయంగా పలకరించి ధన్యవాదాలు తెలియజేశారు

# రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే బుడ్డాను ను కలిసిన ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి .



**వెలుగోడు మే 11 రిపబ్లిక్ న్యూస్.**
టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ,శ్రీశైలం నియోజక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం నాడు ఎమ్మెల్యే స్వగృహం వేల్పనూరు లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగ ఉన్న తులసి రెడ్డినీ టీడీపీ అధిష్టానం మడకశిర నియోజక వర్గానికి పరిశీలకుడిగా నియమించింది. ఆ ఎన్నికల్లో కూటమి నుంచి టీడీపీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం పయ్యావుల కేశవ్ ను ఎన్నికల బరిలో దించింది. దీంతో అప్పటి ఎన్నికల్లో పార్టీ పరిశీలకుడిగా బాధ్యతలు తీసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి , పార్టీ తనకు అప్పగించినా భాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేసి, పయ్యావుల కేశవ్ విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ తరుపున తులసి రెడ్డిని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా నియమించింది. ఆదివారం మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డినీ కలుసుకున్న తులసి రెడ్డి, తన స్వగ్రామం ఎన్. కొత్తపల్లె లో ఈనెల 12,13,14 తేదీల్లో జరుగనున్న శ్రీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయ మూడవ వార్షికోత్సవానికి ఆహ్వానించారు. ఈమేరకు ఇరువురికి ఆహ్వాన పత్రిక అందజేశారు . ఈ కార్యక్రమంలో వెలుగోడు పట్టణ మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్, మోమిన్ రసూల్, రఘు స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక.

## కలిసిన మనసులు...విరిసిన ఆనందం.

### పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తాం..పూర్వ విద్యార్థులు.



**వెలుగోడు మే 11 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు పట్టణ జీ బి ఎం పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు ఎస్ కె ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి అపూర్వంగా కలుసుకున్నారు. ఈ సమ్మేళనం కార్యక్రమానికి దేశ నలమూలలో ఉన్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తమ మిత్రబృందాన్ని కలుసుకొని ఆనంద గడియల్లో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, సుబ్బయ్య, ఫకీర్ అహ్మద్, వకీల్ అహ్మద్, నూరుల్ అమిన్, అబ్దుల్ ఆహాద్, అబ్దుల్ వహీద్, భరత్ రెడ్డి, నాగరాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు పాటల నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా ఆహ్వానం పలికారు . ముందుగా సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం విద్యను బోధించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పిల్లలను క్రమశిక్షణగా చదివించుకోవాలని తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తగిన సహాయం అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ అధ్యాపకులు తెలిపిన ప్రకారం పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు అనంతరం పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, దృశ్యాలువలు, మెమొంటో, నూతన వస్త్రలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టి మిత్ర బృందం ఆనంద మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తాం.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక. కలిసిన మనసులు...విరిసిన ఆనందం.

### పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తాం..పూర్వ విద్యార్థులు.




**వెలుగోడు మే 11 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు మండల పరిధిలోని వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 1999-2000 సంవత్సరపు పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి అపూర్వంగా కలుసుకున్నారు. ఈ సమ్మేళనం కార్యక్రమానికి దేశ నలమూలలో ఉన్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తమ మిత్రబృందాన్ని కలుసుకొని ఆనంద గడియల్లో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు రఘునాథ రెడ్డి, బసిరెడ్డి, రఫీక్ అహ్మద్, అబ్దుల్ రబ్, అబ్దుల్ ఖాదర్, శంకర్, శర్మ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు పాటల నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా ఆహ్వానం పలికారు . ముందుగా సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం విద్యను బోధించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పిల్లలను క్రమశిక్షణగా చదివించుకోవాలని తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తగిన సహాయం అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ అధ్యాపకులు తెలిపిన ప్రకారం పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు అనంతరం పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, దృశ్యాలువలు, మెమొంటో, నూతన వస్త్రలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టి మిత్ర బృందం ఆనంద మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు . నూరుల్లా, మురళీకృష్ణ, నాగశేషులు, శ్రీనివాసులు, మహా భాష ,హరి ప్రసాద్, రామ సుబ్బయ్య, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# వెంగళరెడ్డి పేటలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**బండి ఆత్మకూరు, మే 11, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని వెంగళరెడ్డిపేట గ్రామంలో మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా వారు ఆదివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను పంపిణీ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంతో పాటు శ్రీ రామాలయం, శివాలయం ధ్వజస్తంభము ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నట్లు కమిటీ పెద్దలు తెలిపారు. భక్తాదులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు ఆకాంక్షించారు. భక్తుల కాలక్షేపం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**18, 19న రాష్ట్రస్థాయి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు**

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని వెంగళరెడ్డి పేటలో ఈనెల 18, 19 తేదీల్లో రాష్ట్రస్థాయి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 18న రెండు పండ్ల విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల రైతులు ప్రవేశ రుసుము రూ 500 చెల్లించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.25 వేలు, మూడవ బహుమతి రూ 20 వేలు, నాలుగో బహుమతి రూ .15 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు, ఆరో బహుమతి రూ.5 వేల ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే 19న న్యూ క్యాటగిరి విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు ప్రవేశ రుసుము రూ 600 చెల్లించి పోటీల్లో పాల్గొన్న వచ్చునన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ 45 వేలు, రెండవ బహుమతి రూ. 35 వేలు, మూడవ బహుమతి రూ.25 వేలు, నాలుగవ బహుమతి రూ. 20 వేలు, ఐదో బహుమతి రూ 15 వేలు, ఆరో బహుమతి పదివేల ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, ఎద్దుల బలప్రదర్శన పోటీలు వెంగళరెడ్డి పేట గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# బి.కోడూరులో పోలీసుల కార్డన్ సెర్చ్

## 10 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం

## సరైన ధ్రువ పత్రాలు లేని ఆరు మోటార్ సైకిళ్లు సీజ్



**బండి ఆత్మకూరు, మే 11, (రిపబ్లిక్ న్యూస్):-** గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున బి.కోడూరు గ్రామంలో నంద్యాల రూరల్ సర్కిల్ పరిధిలోని మహానంది, గోస్పాడు ఎస్సైలు రామ్మోహన్ రెడ్డి,వెంకటప్రసాద్ లతోపాటు సుమారు 20 మంది సిబ్బందితో కలిసి అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులు , రౌడీ షీటర్ల ఇళ్ళల్లో విస్తృత సోదాలు చేయడం జరిగిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. సోదాల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని ఆరు మోటర్ సైకిళ్లను సి చేసి, 10 క్వాటర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా శాంతియుతంగా ఐకమత్యంతో జీవించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన చిత్తూర్ జిల్లా ఎస్సీ నాయకులు







**చిత్తూర్ జిల్లా ప్రతినిది 11 మే2025( రిపబ్లిక్ న్యూస్ ):**

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ నేడు కాణిపాకం కు విచ్చేయడంతో చిత్తూరు జిల్లా డివిఎంసి సభ్యులు వి.రాజ్ కుమార్ అతన్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం ఆయనతో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అన్నమయ్య జిల్లా,చిత్తూరు జిల్లాలో జరుగుతున్న ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిణామాలపై చర్చించడం జరిగిందని, అట్రాసిటీ కేసుల్లో 41 నోటీస్ విషయంపై సంపూర్ణంగా చర్చించి అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ జాప్యం మరియు బాధితులకు రావాల్సిన కాంపంజేషన్ విషయంలో జరుగుతున్న లోపాలను ఆయనతో చర్చించడంతో దానికి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందించి వచ్చే నెల జూన్ లో రాయలసీమ జిల్లాలలో పర్యటన చేసి అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి తగు వివరాలను ప్రభుత్వానికి అందజేసి ఎస్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు తెలిపారనిలి, వచ్చే నెలలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాయలసీమ జిల్లాల పర్యటనలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. వీరితో బాటు దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోమ్మిట ధనుంజయరావు ఎస్. సి కమిషన్ సభ్యులును కలవడం జరిగింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాల్లో కలిసి పనిచేయడం చాలా సంతోషించదగ్గ విషయం బాధ్యతలు స్వీకరించిన తర్వాత నా సొంత చిత్తూరు జిల్లాకు తొలిసారిగా విచ్చేయడం సంతోషకరం అంటూ, ప్రస్తుతం ఎస్సి కార్పోరేషన్ లోన్ ల కోసం ఎస్సి లకు పెట్టడానికి ఆస్తులు లేనందున వారికి ఈ నిబంధన నుండి వేసులుబాటు కలుగించాలని విన్నవించుకొన్నారు అందుకు ఎస్సి కమిషన్ సభ్యులు స్పందిస్తూ ఏ సమస్య ఉన్న మీరు నా దృష్టికి డైరెక్ట్ గా తీసుకోరావచ్చు, వాటి పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని గట్టి హామీ ఇచ్చారు "!

# డిసిసిబీ చైర్మన్ గా తుమ్మల రామస్వామి

## పార్టీ విధేయుడికి సముచిత స్థానం -జనసేన కార్యకర్తల్లో వెల్లు విరిసిన ఆనందం

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 11 రిపబ్లిక్ న్యూస్**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల డిసిసిబీ చైర్మన్ గా తుమ్మల రామస్వామి (బాబు) ని నియామిస్తూ కూటమి ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. జనసేన పార్టీ ని కష్టకాలంలో ఆదుకొని కొన్ని ఏళ్లు పార్టీ కోసం లక్షలాది రూపాయలు సొంత డబ్బులు ఖర్చు చేసి, పొత్తులో భాగంగా పెద్దాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి అవకాశం రాకపోయినా.. పార్టీ విధేయకుడిగా పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ పెద్దాపురం నియోజకవర్గ కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి అఖండ మెజార్టీ సాధించేలా చేసిన కృషివలుడు తుమ్మల రామస్వామి. జనసేన కార్యకర్తలు, నాయకులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారని చాటి చెప్పిన ప్రజానాయకుడు తుమ్మల బాబు. విధేయుడికి సముచిత స్థానం కల్పిస్తూ డిసిసిబీ చైర్మన్ గా తుమ్మల బాబును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎంపిక చేశారు. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో కోలహాలు నిండింది. జనసేన కార్యకర్తలు అందరూ తమకే ఆ పదవి వచ్చినట్లుగా భావించి ఆనందోత్సాహంతో ఆదివారం గడిపారు. తండోపతండాలుగా తుమ్మల బాబు ఇంటికి తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ జనసేన అధినాయకుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవడమే తనకు తెలుసునని, ప్రజా సేవకు తన జీవితం అంకితం అన్నారు. తాను ఎంత ఎదిగినా కార్యకర్తనేనన్నారు. ప్రజలకు ఉదయం నుంచి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయడమే తనకు తెలుసు అన్నారు. రైతులకు న్యాయం చేసేలా తాను కృషి చేస్తానని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి చేస్తున్న కృషికి తన వంతు సహాయంగా పనిచేస్తానన్నారు . జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తుమ్మల బాబుకు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# పిఠాపురంలో కాళిక చిత్రం ప్రారంభోత్సవం

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 11 రిపబ్లిక్ న్యూస్**



పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణం బొజ్జావారి తోటలో ఉన్న రామాలయంలో కాళిక చిత్రం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజతో ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ మర్రెడ్డి శ్రీనివాసరావు గారు విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ మర్రెడ్డి శ్రీనివాసరావు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కుడా చైర్మన్ తుమ్మల బాబు గారు మొదటి షార్ట్ కు క్లాప్ కొట్టారు. ఈ చిత్రానికి నిర్మాతగా విబి రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం అఖండ విజయం సాధించాలని విశిష్ట అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి

## - హనుమాన్ దీక్షలో ఉన్న మృతుడు - మినరల్ వాటర్ కోసం వెళ్తుండగా ప్రమాదం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 11 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని శాఖాపూర్ గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హనుమాన్ దీక్షలో ఉన్న యువకుడు మృతి చెందాడు. వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజక్కపల్లి గ్రామానికి దోరిశెట్టి నిచిత్ వర్మ(17) ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి చేసి, హనుమాన్ దీక్ష స్వీకరించాడు. ఆదివారం తన స్నేహితుడైన పత్తిపాక కీర్తి చంద్ర (17) తో కలిసి స్కూటీ పైన మినరల్ వాటర్ కోసం శాఖపూర్ లోని వాటర్ ప్లాంట్ కు వెళ్లారు. వాటర్ ప్లాంట్ సమీపంలో ఇండికెటర్ వేసి కుడి వైపు తిప్పగా అదే సమయంలో కరీంనగర్ వైపు అజాగ్రత్తగా, అతివేగంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన అన్నాజీ విక్రం(20) స్కూటీని వేగంగా డీ కొట్టగా, స్కూటీ నడిపిన కీర్తి చంద్ర కు మరియు బైక్ వెనకాల ఉన్న నిచిత్ వర్మ కు ఇద్దరికి బలమైన గాయాలు కాగా, సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా నిచిత్ వర్మ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ మధ్యాహ్నం సుమారుగా 01 గంటలకు మృత్యువాత చెందాడు. కీర్తి చంద్ర ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు..మృతుడు తండ్రి దొరిశెట్టి సత్తయ్య పిర్యాదు మేరకు అజాగ్రత్తగా వాహనం నడిపి, యువకుడు మృతికి కారణమైన అన్నాజి విక్రమ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ పేర్కొన్నారు.



**మృతుడు నిచిత్ వర్మ ( ఫైల్ ఫోటో )**

# జిజిహెచ్ కు ఫ్రిజ్ అందజేత.

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 11 రిపబ్లిక్ న్యూస్**

సామాజిక సేవలో ముందుండే గున్నం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్ మరియు ప్రియాంక మినరల్స్ అండ్ ప్రాజెక్ట్స్ ఎలెల్పి, కాకినాడ ు సూపరింటెండెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్), కాకినాడ వారికి 500 లీటర్ల సామర్థ్యం గల వోల్టాస్ ఫ్రిజ్‌ను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమం హీమోఫిలియా సొసైటీ, విజయవాడ చాప్టర్ కార్యదర్శి డా. మాగంటి ప్రసాద్ ఆధ్వర్యంలో, కాకినాడ జిల్లా కోఆర్డినేటర్ గ్రూప్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఆసుపత్రిలో ఔషధాల నిల్వకు, సరైన ఉష్ణోగ్రత నిర్వహణకు ఈ ఫ్రిజ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఈ విరాళం మెరుగైన వైద్య సేవలందించడంలో కీలక భూమిక పోషించనుండగా, పేద ప్రజలకు నాణ్యమైన ఔషధాలు సమయానుగుణంగా అందుబాటులో ఉండేలా చేస్తుంది.ఈ సేవా కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన గున్నం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్, ప్రియాంక మినరల్స్ అండ్ ప్రాజెక్ట్స్ ఎలెల్పికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మన హీమోఫిలియా సొసైటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిజిహెచ్ లో అదునాతన యునైటెడ్ సిటీ స్కాన్ ప్రారంభించిన సూపరింటెండెంట్ విఠల్....





**కాకినాడ ప్రతినిధి మే 11 రిపబ్లిక్ న్యూస్** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో యస్.ఎల్.డయాగ్నెసెస్, పబ్లిక్ అండ్ ప్రయివేత్ భాగస్వామ్య పద్ధతి నిర్వహించ బడుతున్న సిటీ స్కానింగ్ సెంటర్లో శనివారం అదునాతన మైన న్యూ యునైటెడ్ సిటీ స్కాన్ 80 స్లయిసెస్ యంత్రాన్ని ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్. పి.ఆర్ విఠల్ చేతులు మీదుగా ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎస్. ఎల్ డయోగ్నిసిస్ నిర్వహణలో కేవలం 16 స్లీసెస్ మాత్రమే ఉండేదాని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతికత పరుగులు పెడుతున్న తరుణంలో ఇంకా పాతకాలం నాటి సిటీ యంత్రాన్ని తొలగించి అదునాతన మైన యంత్రాన్ని ఎస్. ఎల్. డయాగ్నెసెస్ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ నూతన సిటీ స్కాన్ ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ సులభతరం అవుతుందని తెలిపారు. గుండె కు సంబందించిన రక్త నాళాల పని తీరును కూడా నిర్ధారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కేవలం పెద్ద ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో మాత్రమే ఉండే యునైటెడ్ సిటీ స్కానర్ 80 స్లీసెస్ మిషన్ ఇపుడు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందుబాటులోకి రావడం మంచిపరిణామం అన్నారు. క్లారిటీ, క్వాలిటీ కలిగిన ఈ సిటీ స్కానర్ మూలంగా రోగులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 11( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి నవరాత్రోత్సవాల్లో బాగంగా ఆదివారం రోజున నిర్వహించిన స్వామి వారి జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజ నర్సింహ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దామోదర రాజనర్సింహకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, ఘనంగా సన్మానించి స్వామివారి మెమొంటో ను ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనపట్ల దినేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు మరింత మెరుగు పరచాలి

## - వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ






**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 11( రిపబ్లిక్ న్యూస్)**



పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. జగిత్యాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల అధికారులతో కలిసి జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ ఆస్పత్రుల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని,అవసరమైన ప్రదేశాల్లో మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, వైద్య విధాన పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌ల కలర్స్ వెనుక ఉన్న మర్మం ఇదే

**కర్నూలు బ్యూరో, మే 11 (రిపబ్లిక్ న్యూస్):**
భారత రక్షణ వ్యవస్థలో ఒకటయిన భారత సైనిక దళం ప్రధాన కర్తవ్యం భూభాగాన్ని పరిరక్షించడంతో పాటు దేశంలో శాంతి భద్రతలను కాపాడుతూ దేశ సరిహద్దుల భద్రతను పర్యవేక్షించడం. ప్రస్తుత భారత ఆర్మీలో మొత్తం సుమారు 25 లక్షల మంది ఉన్నారు. ఇందులో 12 లక్షల మంది రిజర్వ్ సైన్యం, అనగా ఈ సైన్యం అవసరమయినపుడు మాత్రమే రంగంలోకి దిగుతుంది. ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌ల కలర్స్ వెనుక ఉన్న మర్మం ఇదే చాలా మందికి ఈ విషయం తెలియదు. దేశం మీద భక్తి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండ తెలుసు కోవాలి.

మీనింగ్ తెలుసుకుంటే మైండ్ పొద్దీ భయ్యా
భారత సైన్యం, పారామిలిటరీ దళాలలో పనిచేస్తున్న సైనికుల యూనిఫాం వారిని గుర్తించడమే కాకుండా వారి విధులు, పరిస్థితులు, బాధ్యతలను కూడా ప్రతిబింబిస్తుంది.

భారత సైన్యం, పారామిలిటరీ దళాలలో పనిచేస్తున్న సైనికుల యూనిఫాం వారిని గుర్తించడమే కాకుండా వారి విధులు, పరిస్థితులు, బాధ్యతలను కూడా ప్రతిబింబిస్తుంది. వివిధ రంగులు, డిజైన్ల యూనిఫాంలు సైనికులు ఏ రకమైన విధిని నిర్వహిస్తున్నారో సూచిస్తాయి. సాధారణ, పోరాట, ఫ్రంట్‌లైన్ లేదా ప్రత్యేక కార్యకలాపాలను పేర్కొంటాయి. కల్నల్ సోఫియా ఖురేషి యూనిఫాంలో చేసిన మార్పు దీనికి గొప్ప ఉదాహరణ. ఆమె మొదటి రోజు ఆలివ్ గ్రీన్ యూనిఫాం ధరించారు. ఇది జనరల్ డ్యూటీ లేదా అడ్మినిస్ట్రేటివ్ పని కోసం ధరిస్తారు. విలేకరుల సమావేశంలో ఆమె పోరాట యూనిఫాం (కమౌఫ్లేజ్) ధరించారు. దీనిని కార్యాచరణ లేదా యుద్ధం లాంటి పరిస్థితులలో ఉపయోగిస్తారు. ఇది విధి రకాన్ని బట్టి యూనిఫాం ఎంపిక చేస్తుందని స్పష్టంగా చూపిస్తుంది.



## సైనిక యూనిఫాంల రకాలు, వాటి ఉపయోగాలు:

**1. జనరల్ డ్యూటీ యూనిఫాం (ఆలివ్ గ్రీన్)**
ఇది ఆర్మీ సిబ్బంది ఆఫీసు, శిక్షణ లేదా శాంతి సమయ విధుల సమయంలో ధరించే అత్యంత సాధారణ యూనిఫాం. ఈ రంగు సహజ వాతావరణంతో కలిసిపోతుంది. క్రమశిక్షణా భావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ యూనిఫాం చాలా కాలంగా సైన్యంలో సంప్రదాయంలో భాగంగా ఉంది.

**2. పోరాట యూనిఫాం (కమఫ్లేజ్)**
పోరాట యూనిఫాంలు సాధారణంగా ఆకుపచ్చ, గోధుమ, నలుపు రంగుల కలయికను కలిగి ఉంటాయి. ఇవి అరణ్యాలు, కొండలు, శత్రువు నుండి మభ్యపెట్టడానికి సహాయపడటానికి రూపొందించాయి. ఈ యూనిఫాంను కార్యాచరణ, ఉగ్రవాద వ్యతిరేకత, సరిహద్దు విధులకు ఉపయోగిస్తారు. ఇది సైనికుడి కదలికలను శత్రువు నుండి దాచిపెడుతుంది.

**3. హై ఆల్టిట్యూడ్ యూనిఫాం**
సియాచిన్ వంటి ఎత్తైన ప్రదేశాలు, చల్లని ప్రాంతాలలో మోహరించిన సైనికులకు థర్మల్ ఇన్సులేటెడ్ యూనిఫాంలు అందించాయి. మంచు ప్రాంతాలలో సైనికులకు చలి, కదలిక నుండి రక్షణ కల్పించడానికి ఈ యూనిఫాంలు ప్రత్యేకంగా రూపొందించాయి.

**4. ఎడారి యూనిఫాం:**
రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాలలో సైనికులు లేత ఇసుక రంగు యూనిఫాంలు ధరిస్తారు. ఈ యూనిఫాం ఎడారి వాతావరణంలో ఏకాగ్రత పరిధిని, దాగి ఉండటాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది.

**5. తిరుగుబాటు నిరోధక యూనిఫాం:**
ఈ యూనిఫాం, అత్యంత మొబైల్, తేలికైనది. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో ఉపయోగిస్తారు. ఈ యూనిఫాం సైనికుడు త్వరగా కదలడానికి, పరిగెత్తడానికి, స్పందించడానికి అనుమతిస్తుంది.

## పారామిలిటరీ దళాల యూనిఫాంలు, వాటి లక్షణాలు

**1. ITBP (ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్)**

%ITBP% సైనికులను హిమాలయ సరిహద్దులలో మోహరిస్తారు. వారి యూనిఫాంలు సీజన్, ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. మభ్యపెట్టే యూనిఫాంలు, ప్రత్యేక ఉన్ని దుస్తులను ఇక్కడ ధరిస్తారు. వారి యూనిఫాం హిమాచల్, ఉత్తరాఖండ్, లడఖ్ వంటి ప్రాంతాలలో పనిచేయడానికి అనుకూలంగా ఉంటుంది.

**2. CISF (కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం)**
CISF దేశంలోని కీలకమైన పారిశ్రామిక యూనిట్లు, విమానాశ్రయాలు, మెట్రో వ్యవస్థలను రక్షిస్తుంది. వారి యూనిఫాంలు ఎక్కువగా నీలం లేదా ఖాకీ రంగులో ఉంటాయి. ఇది ఆధునిక, వృత్తిపరమైన ఇమేజ్‌ను ప్రతిబింబిస్తుంది. ఈ యూనిఫాం జనంలో సులభంగా గుర్తించేలా చేస్తుంది. క్రమశిక్షణ గల రూపాన్ని ఇస్తుంది.

**3. RAF (రాపిడ్ యాక్షన్ ఫోర్స్)**
RAF యూనిఫాం తెల్లటి ప్రింట్లతో విలక్షణమైన నీలం రంగులో ఉంటుంది. ఈ యూనిఫామ్‌ను అల్లర్ల నియంత్రణ, జనసమూహ నిర్వహణ వంటి పనులలో ఉపయోగిస్తారు. నీలం రంగు ప్రజలలో శాంతి, నియంత్రణ భావనను సృష్టిస్తుంది.

## యూనిఫాంల ఎంపిక ఎందుకు మారుతూ ఉంటుంది?

సైనికులు అన్ని వేళలా ఒకే యూనిఫాం ధరించలేరు. యూనిఫాం రంగు, డిజైన్ వారి పని రంగం, వాతావరణం, విధి స్వభావం, స్థానాన్ని బట్టి మారుతుంది.

**- యుద్ధ మండలంలో మభ్యపెట్టడం**
**- ఆఫీసులో ఆలివ్ గ్రీన్**
**- ఎడారిలో ఇసుక రంగు**
**-శీతాకాలం కోసం తెల్లటి థర్మల్స్**
**వీటన్నింటి ఏకైక ఉద్దేశ్యం**
**- భద్రత, గుర్తింపు, వ్యూహాత్మక ప్రయోజనం.**

భారత సైన్యం, పారామిలిటరీ దళాల యూనిఫాం కేవలం డ్రెస్ కోడ్ మాత్రమే కాదు. అది విధికి అద్దం లాంటిది. ప్రతి రంగు, ప్రతి డిజైన్, ప్రతి నమూనా వెనుక వ్యూహాత్మక ఆలోచన, భద్రతా భావం, జాతీయ సేవ చేయాలనే సంకల్పం ఉన్నాయి. ఈ యూనిఫాం సైనికులకు గుర్తింపును ఇవ్వడమే కాకుండా గౌరవం, బాధ్యతకు చిహ్నంగా కూడా ఉంది.

# టెస్ట్ జట్టు సారథిగా గిల్

న్యూఢిల్లీ: సుదీర్ఘ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో.. భారత టెస్ట్ జట్టు సారథిగా శుభ్‌మన్ గిల్, ఉప నాయకుడిగా రిషభ్ పంత్ ఎంపిక ఖాయమైనట్టు తెలిసింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో కొన్ని టెస్ట్‌లకు రోహిత్ స్థానంలో పేసర్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ తరచూ గాయాలతో బాధపడే బుమ్రా ఇంగ్లండ్‌తో పూర్తిగా ఐదు టెస్ట్‌లు ఆడే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో అతడిని సారథిగా ఎంపిక చేసే అవకాశం లేదు. అలాగే కెప్టెన్‌గా చేసిన బుమ్రాను వైస్-కెప్టెన్‌గా నియమించడం సబబు కాదని బోర్డు ఆలోచిస్తోంది. దాంతో గిల్‌ను సారథిగా ఎంపిక చేస్తే..పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించాలని సెలెక్టర్లు, బీసీసీఐ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. కెప్టెన్సీ రేసులో కేఎల్ రాహుల్ పేరు వినిపించినా, ఇప్పటికే 33 ఏళ్ల వయసున్న అతడిని భవిష్యత్ ప్రయోజనాలకు అనుగుణంగా చూడలేమని బోర్డు భావించిందట.





# చిక్కుల్లో అంబటి రాయుడు



భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబాటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది.అంబాటి రాయుడు '%శ%' లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు-"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలాని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# ఐపీఎల్ రీస్టార్ట్.. బీసీసీఐకి కొత్త తలనొప్పి.. ఈజీ కాదు ..

ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో ఐపీఎల్-2025ను అర్ధంతరంగా నిలిపివేసింది బీసీసీఐ. అనంతరం క్యాష్ రిచ్ లీగ్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసింది బోర్డు.%రసవత్తర పోరాటాలతో ప్రేక్షకులకు మస్తు వినోదం పంచుతున్న ఐపీఎల్-2025 అర్ధంతరంగా ఆగిపోయింది. భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా క్యాష్ రిచ్ లీగ్ నయా సీజన్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసింది భారత క్రికెట్ బోర్డు. దీంతో మిగిలిన ఐపీఎల్ మ్యాచులు నిర్వహిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. అయితే తాజాగా కాల్పుల విరమణకు ఇండో-పాక్ ఒప్పుకోవడంతో ఐపీఎల్ రీస్టార్ట్‌కు మార్గం సుగమమైంది. ఈ సమయంలో బీసీసీఐకి కొత్త తలనొప్పి షురూ అయింది. వీటిని సాల్వ్ చేయడం అంత ఈజీ కాదు.

ఐపీఎల్‌ను రీస్టార్ట్ చేసేందుకు భారత క్రికెట్ బోర్డు చకచకా చర్యలు తీసుకుంటోంది. క్యాష్ రిచ్ లీగ్‌లో ఇంకా మిగిలి ఉన్న 16 మ్యాచుల నిర్వహణ విషయమై మే11న కీలక సమావేశం నిర్వహించనుంది బోర్డు. వీలైనంత త్వరగా లీగ్‌ను రీస్టార్ట్ చేయడంపై ఈ మీటింగ్‌లో డెసిషన్ తీసుకునే చాన్స్ ఉంది. అయితే ఫారిన్ ప్లేయర్లు, కోచింగ్ స్టాఫ్, సెక్యూరిటీ ఇష్యూస్ లాంటివి బోర్డును ఇబ్బంది పెడుతున్నాయి. టోర్నమెంట్ అర్ధంతరంగా ఆగిపోవడంతో విదేశీ ఆటగాళ్లు, కోచ్‌లు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. ఐపీఎల్ రీస్టార్ట్ అయితే వాళ్లందర్నీ వెనక్కి తీసుకురావడం బిగ్ చాలెంజ్‌గా మారే డేంజర్ ఉంది. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పులు ఆగాయి. అయితే పాక్ సీజ్‌ఫైర్‌ను ఉల్లంఘిస్తూనే ఉంది. మాట తప్పే అలవాటు ఉన్న శత్రుదేశం.. ఇండియాపై మళ్లీ దాడులకు దిగదని చెప్పలేం.







దీంతో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఆటగాళ్లు క్యాష్ రిచ్ లీగ్ కోసం తిరిగి ఇండియాకు వస్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఒకవేళ ఓవర్సీస్ ప్లేయర్లు రాకపోతే మాత్రం లీగ్ కళతప్పే డేంజర్ ఉంది. దీంతో పాటు ఆటగాళ్ల భద్రత అంశం మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్లేయర్లు ఉండే హోటల్స్, స్టేడియాలకు భారీగా భద్రతను కేటాయించే పరిస్థితులు కనిపించడం లేదు. ఈ సమస్యల్ని బీసీసీఐ పరిష్కరించాల్సి ఉంటుంది. అందుకోసం అటు ఓవర్సీస్ ఆటగాళ్లతో మాట్లాడి వారికి భరోసా ఇవ్వాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోనూ చర్చలు జరపాల్సి ఉంటుంది. ఈ తలనొప్పుల నుంచి బోర్డు ఎలా బయటపడుతుందో, లీగ్‌ను ఎలా రీస్టార్ట్ చేస్తుందో చూడాలి.



# ఇది సూపర్'హిట్' బొమ్మ.. ఒకేచోట కలిసిన టాలీవుడ్ దర్శకులు

నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో శైలేశ్ తాజాగా తోటి దర్శకులతో మీట్ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "కష్ట సమయాల్లో నాకు తోడుగా నిలిచిన వ్యక్తులతో నా విజయాన్ని పంచుకోవడం కంటే మంచి మార్గం ఏముంటుంది. టాలీవుడ్‌లోని మేమంతా (ఫొటోలోని దర్శకులను ఉద్దేశించి) ఎప్పుడూ టచ్‌లోనే ఉంటాం. యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూనే ఉంటాం. సినిమాలను కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. ఇదే కుటుంబం అంటే" అని శైలేశ్ కొలను రాసుకొచ్చారు. ఈ ఫొటోలో సాయి రాజేశ్, బుచ్చిబాబు, శివ నిర్వాణ, అనుదీప్, మున్నా, పవన్ సాధినేని, రాహుల్ సాంకృత్యాయన్, భరత్ కమ్మ, చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ, శ్రీరామ్ ఆదిత్య, సందీప్ రాజ్, వెంకీ కుడుముల, వశిష్ఠ, హసిత్, వివేక్ ఆత్రేయ, సాగర్ కె.చంద్ర వంటి దర్శకులను చూడొచ్చు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

# సంతానం 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' ట్రైలర్ విడుదల

తమిళ నటుడు సంతానం నటించిన 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా మే 16న విడుదల కాబోతుండగా.. 'డిల్లుకు దుడ్డు' సిరీస్‌లో రాబోతున్న నాల్గవ చిత్రం, ఈ సినిమాకు ఎస్.ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, గీతికా తివారీ, యషికా ఆనంద్, కస్తూరి శంకర్, నిజల్గల్ రవి, మారన్, రాజేంద్రన్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. సినిమాకు రివ్యూలు ఇస్తూ వాటిని ఫ్లాప్ చేస్తుంటాడు సంతానం. అయితే సంతానం రివ్యూ వలన నష్టపోయిన ఒక వ్యక్తి దెయ్యం అయ్యి అతడిపై పగబట్టి.. ఒక లూప్‌లో పడేస్తాడు. అయితే ఆ లూప్‌లో చిక్కుకుపోయిన సంతానం మొట్ట రాజేంద్రన్ బయటకి ఎలా వచ్చారు అనేది ఈ సినిమా కథని తెలుస్తుంది. కామెడీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఆర్యా 'ది షో పీపుల్' మరియు వెంకట్ బోయనపల్లి 'నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్' బ్యానర్‌లపై నిర్మించారు.






## 'మహావతార్: నరసింహ' గ్లింప్స్ విడుదల

హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న భారీ యానిమేటెడ్ చిత్రం 'మహావతార్: నరసింహ'.. తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. ఆపై సినిమా రిలీజ్ తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. కేజీఎఫ్,సలార్,కాంతార వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన ఆ సంస్థ దర్శకుడు అశ్విన్ కుమార్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ప్రీమియర్‌ను గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(ఇఫ్ఫీ)లో ప్రదర్శించారు. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో జులై 25న ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు. సామ్ సీఎస్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండగా.. శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్‌లు నిర్మిస్తున్నారు. మహావతార్ సిరీస్‌లో భాగంగా వస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం. అయితే, ఈ కథకు సీక్వెల్‌గా ఇతర అవతారాలతో పలు సినిమాలు రానున్నాయన మేకర్స్ హిట్ ఇచ్చారు. యానిమేషన్‌లో ఈ చిత్రం ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తుందని దర్శకుడు తెలిపారు. ప్రహ్లాదుడి చరిత్ర, విష్ణువుకు, హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఇందులో చూపిస్తున్నట్లు అశ్విన్ చెప్పారు. దీన్ని రూపొందించడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పట్టిందని ఆయన చెప్పారు. మహావతార్ సిరీస్‌లో రానున్న తొలి సినిమాగా 'మహావతార్: నరసింహ' తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా ఇతర అవతారాలతో మరో రెండు సినిమాలు రాబోతున్నట్లు తెలుస్తోంది.

## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ౨%చీ=చీవవశ్రీ% అంటూ రానున్న ఈ ప్రాజెక్టును మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి 'డ్రాగన్' అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.





# డబ్బింగ్ షురూ.. ప్రభాస్ 'ది రాజా సాబ్' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ప్రభాస్ వచ్చే వారం నుంచి తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

# మే 31 న చలో సిద్దేశ్వరంను విజయవంతం చేయండి

**నంద్యాల మే 11( రిపబ్లిక్ న్యూస్) :** సిద్దేశ్వరం అలుగు సాధన కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా సంగమేశ్వరం దగ్గర మే 31 న జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై భాగంగా కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం, ముసలిమడుగు, ఎదురుపాడు, యం.లింగాపురం, గోకవరం తదితర గ్రామాలలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇంకా ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. రిజర్వాయర్ ఎగువన చేరిన మునక గ్రామాల ప్రజల త్రాగు, సాగునీటికై ఏర్పాటు చేస్తామన్న ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ఇప్పటి వరకు చేపట్టలేదనీ..ఇదేనా భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చే బహుమానం అని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబరు 98 ద్వారా ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో కార్యాచరణ చేపట్టలేదని ఇది కాదా రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనమని విమర్శించారు. ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరు



అందాలంటే శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల నీరు వుండాలనీ...కానీ ప్రభుత్వం 854 అడుగుల కంటే దిగువకు నీటిని తోడేసి ఇక్కడి ప్రజలకు బురదను మిగుల్చుతున్నారని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమకు సాగునీటి హక్కులు ఉన్నప్పటికీ వాటిని కాపాడేందుకు సరియైన ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన ప్రభుత్వం అమరావతిలో వేలకోట్లు ఖర్చుపెడుతూ రాయలసీమను ఎండగడ్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం వేయి కోట్ల నిధులతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే 60 %tmc% ల నీరు నిల్వ వుండి రాయలసీమలో త్రాగు, సాగునీటి కష్టాలను తీర్చవచ్చునీ రాయలసీమ సమాజం కోరుకుంటుంటే ప్రభుత్వం మాత్రం అమరావతి, పోలవరం మీదనే కేంద్రీకృతమై వుందని విమర్శించారు. ప్రజలందరూ తమ హక్కుల కోసం గళం విప్పాలనీ అందులో భాగంగా సంగమేశ్వరంలో మే 31 న జరిగే ప్రజా బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాలలో సమితి నాయకులు భాస్కర్ రెడ్డి, మనోజ్, విష్ణువర్ధన్ రెడ్డి, మూసా కలిముల్లా, అయ్యపురెడ్డి, చెన్నయ్య, శ్రీరాములు, సుబ్బరాయుడు, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ను పరామర్శించిన ఎంపి

## -ఎస్పీతో మాట్లాడిన బైరెడ్డి శబరి

**నంద్యాల మే 11( రిపబ్లిక్ న్యూస్) :** కొద్ది రోజుల క్రితం జరిగిన హత్యాయత్నం ఘటనలో గాయపడిన కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ను నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి పరామర్శించారు. ఆదివారం ఉదయం ఆమె శ్యామ్ ఇంటికి చేరుకొని ఆ రోజు జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచే ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాతో ఫోన్లో మాట్లాడారు. హత్యాయత్నం ఘటనలో కాలి వేళ్లకు తీవ్ర గాయాలైన విషయాన్ని ఆమె ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఒకటి రెండు రోజుల మరోసారి విచారించి న్యాయం చేస్తామని ఎస్పీ చెప్పినట్లు ఆమె తెలిపారు. ఎంపిగా గెలిచిన తరువాత మొదటిసారిగా ఇంటికి వచ్చిన ఆమెను శ్యామ్ సుందర్ లాల్ మరియు కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలాగే ఆమెతో పాటు వచ్చిన కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన నరహరి విశ్వనాథెడ్డిని శ్యామ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యామసుందర్ గుప్తా, ఆజయ్, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

**మంత్రిని కలిసిన ఎపియూడబ్ల్యుజే సభ్యులు**

రాష్ట్ర, మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎపియుడబ్ల్యుజే





సభ్యులు కలిసారు. కొద్ది రోజుల క్రితం జరిగిన ఘటనలో ఎపియుడబ్ల్యుజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్ సుందర్ లాల్ కు ఇప్పటికి వరకు న్యాయం జరగలేదని జిల్లా అధ్యక్షులు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ బాషలు మంత్రికి వివరించారు. ఘటన జరిగి రోజులుగడిచిపోతున్నా పోలీసులు న్యాయం చేయలేదని తెలిపారు. వెంకటేష్ బాబు అలియాస్ ఎ టూ జెడ్ బాబు జరిపిన హత్యాయత్నంలో శ్యామ్ కాలి వేళ్లకు తీవ్ర గాయాలు అయినా గాయాలు కాలేదని కొందరు పోలీసులు వాఖ్యానిస్తున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు. చివరికి వైద్యాధికారులపై వత్తిడి చేసి మెడికల్ సర్టిఫికేట్ పొందినట్లు కొందరు పోలీసులు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్యామ్ కు తగిలిన గాయంపై మెడికల్ బోర్డుకు వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రికి తెలిపారు. స్పందించిన మంత్రి వెంటనే సిఐతో మాట్లాడారు. ఆ తరువాత ఎస్పీతో మాట్లాడారు. రెండు రోజులు వేచి ఉండాలని మంత్రి సభ్యులకు సూచించారు. మరోసారి పోలీసులు ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. రెండు రోజుల తరువాత న్యాయం జరగకపోతే న్యాయం కోసం మరోసారి కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రికి తెలిపారు. తమ ఫిర్యాదులపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేయించాలని కోరారు. శ్యామ్ ఘటనలో కోర్టును ఆశ్రయించే విషయమై న్యాయ నిపుణులుతో మాట్లాడుతున్న విషయాన్ని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వీర సైనికా.. మా గుండెల్లోనే ఉంటావిక

## మురళి నాయక్ త్యాగం దేశానికి స్పూర్తి.. -దేశం కోసం దేశంతోనే మురళి నాయక్ వీరమరణం ..

**నంద్యాల మే 11( రిపబ్లిక్ న్యూస్) :** గిరిజన వీర మురళికి గిరిజన నేతలు ఘన నివాళి అర్పించిన గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, వైయస్సార్సీపి ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జి బిలావత్ శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుంకన్న, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి నారాయణ, రిటైర్డ్ ఉద్యోగి హత్తి నాయక్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృత రాజు మరియు గిరిజన సంఘాల నేతలు
పాక్ ముష్కరుల దాడిలో మరణించిన వీర గిరిజన జవాన్ మురళి నాయక్ మా గుండెలోనే ఉంటావీక,
భారత్ పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన వీర గిరిజనుడికి నివాళులు అర్పించిన గిరిజన నేతలు.
ఆదివారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘాల నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని



రెండు నిమిషాలు మౌనం పాటించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ యుద్ధంలో మురళి నాయక్ పోరాటం తెగున, త్యాగం దేశంలోని ప్రతి పౌరుడికి స్పూర్తినిస్తుందన్నారు. మన దేశ ప్రజలు, మన కుటుంబం బాగుండాలని మనకోసం పోరాటం చేసి వారి కుటుంబానికి దూరమయ్యాడు ఇవాళ మన గిరిజనుడు. 1971 తర్వాత 2025 మళ్లీ పాక్ భారత్ మధ్య యుద్ధం జరిగిందన్నారు. దేశ ప్రజలు బాగుండాలని సైన్యంతో వెళ్లి మన కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మురళి నాయక్. ఎవరు ఎంత చెప్పినా నేను దేశం కోసం పోరాటం చేయాల్సిందేనని ధైర్యంగా ముందుకెళ్లిన మొట్టమొదటి వ్యక్తి మురళి నాయక్ అని గుర్తు చేశారు. ఆయన త్యాగం దేశానికి స్పూర్తి దయకమని చెప్పుకొచ్చారు.దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వారిని అండగా ఉండాలని ప్రభుత్వాలను కోరారు. అనంతరం మురళి నాయక్ అమర్ హై, జోహార్ అంటూ నినాదాలు చేసి నివాళులు అర్పించారు.

# కామేశ్వరీ దేవి అమ్మవారికి బంగారు హారం





**మహానంది, మే 11, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి హైదరాబాద్‌కు చెందిన రామచంద్ర మూర్తి, కుటుంబ సభ్యులు 5 తులాల బంగారు హారాన్ని విరాళంగా సమర్పించారని ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ చెందూరి. రవిశంకర్ అవధాని తెలిపారు. ఆదివారం దాతలు ఆలయానికి చేరుకుని శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వరుడిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు, అర్చకులకు హారాన్ని అందజేశారు. దాతలకు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందజేసి వేద పండితులు ఆశీర్వదించారు.

# మురళీ నాయక్ మరణం మరువలేం

**మహానంది, మే 11, (రిపబ్లిక్ న్యూస్):** యుద్ధంలో వీరమరణం పొందిన మురళీ నాయక్ సేవలు మరువలేనివని మహానంది మండల యువజన విభాగం నేతలు పెద్ద మురళీ, శివ, జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, డమాల .నాగచందు కొనియాడారు. ఆదివారం గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి వారు ర్యాలీ నిర్వహించారు. మురళీ నాయక్‌కు ఘన నివాళు లర్పించారు. ప్రతి సైనికుడికి వందనం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.






# నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు**





**నంద్యాల క్రైం, మే 11, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేర నియంతరణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులుకు ఆదివారం సంబంధిత పోలీసు అధికారుల ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్లకు పిలిచి మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ రౌడీ షీటర్ల , నేర చరిత్ర కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా ఉంచాము. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ మళ్ళీ నేరంకు పాల్పడేతే మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, మీ పిల్లలకు ఆదర్శంగా జీవించేలా ఉండాలని తెలియజేశారు.నేర చరిత్ర కలిగి పోలీస్ స్టేషన్ లో షీట్ ఉన్న వ్యక్తుల ప్రస్తుత ఫోటోలను హిస్టరీ షీట్లులో పొందుపరచడం జరుగుతుందని, వారి వివరాలను,ఫోటోలను సిసిటిఎన్ఎస్‌లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది. కావున పోలీసుల మాటలను బేఖాతరు చేసి మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

**అవుకు మే 11 రిపబ్లిక్ న్యూస్**

అవుకు గ్రామంలోఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో 45 లక్షల రూపాయలతో 23 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పులతో శ్రీ చెన్నకేశవ స్వామి వారికి నూతన రథాన్ని తయారు చేయించి ఇచ్చిన కృషి పండితు గ్రహీత స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి కుమారుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి శ్రీ చెన్నకేశవ స్వామి వారి తిరుణాలను పురస్కరించుకొని నూతన రథానికి గణపతి పూజ, పుణ్యాహవాచనము, నవగ్రహ పూజ, ధాన్యాధివాసము, రథానికి ప్రాణ ప్రతిష్ట, సంప్రోక్షణ, రథాంగ హెూమము, కలశాభిషేకము, పూర్ణాహుతిలి మొదలగు పూజా కార్యక్రమాలు అవుకు గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించిన గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి రైతు సంఘం చల్లా అభిమానులు. పాల్గొన్నారు





# గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్




**నంద్యాల మే 11 (రిపబ్లిక్ న్యూస్) :** ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎస్.ఎస్.సి 2025 నందు 597 మార్కులతో స్టేట్ లెవెల్ టాపర్ గా నిలిచిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పోస్టర్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ స్టేట్ లెవెల్ లో 597 మార్కులతో పాటు 590 మార్కులకు పైగా 6 మంది విద్యార్థులు సాధించడం విశేషమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంత్రి విద్యార్థుల విజయాలను ప్రశంసించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి సన్మానించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com